# మొరేల్

## 1

మొరేల్ అంటే యేమిటి? అనడిగింది చంద్రిక

అంతచిన్నపదం, దానికర్థంతెలియదా? వెనకటికిఒకగొప్ప జర్మన్ ఫిలాసఫర్‌కి ఫిలాసఫీ ప్రొఫెసరే అయన, 'ఆత్మన్' అంటే యెంత వివరించినా అర్థంగాలేదుట. హిందూమతంమీద గౌరవంచేత, సంస్కృతం అధ్యయనం చేసి ఇండియన్ ఫిలాసఫీ చరివాడు. సంస్కృతం నేర్పిన పండితుడు శక్తిమేరకు విశదం చేశాడు. అలాగే మాక్స్‌ముల్లర్ మహాశయుడు, హిందువుల మేధస్సునూ, హిందూమతాన్ని మెచ్చినాయిన, ఇండియాకు మేము చాలా ఋణపడినాము. వారుమాకంటె ముందే కాలానికి లెక్కకట్టటంనేర్చి యుగవిభజన చేశారు, అన్నాయనే రామాయణం పుక్కిటిపురాణం. యెన్నిదేశచరిత్రలు చదివినా సూర్యవంశమనేదేలేదు, అన్నాడట. దానికి అరబిందోఘోష్ యోగి, జవాబిచ్చాడుట.

రామాయణం అర్థంకావాలంటే, సూర్యవంశం వుండేదని తెలుసుకోటానికి, ఇండియన్ థింకింగ్ రావాలి. ముల్లర్ ఈజ్ ఓన్లీ ఎ గ్రిమేరియన్ అని వ్యాఖ్యానించాడట. ఉపనిషత్తులర్థంగానిదీ రామాయణంలో రాముడు హిస్టారికల్ కాదని తెలియదు ఉపనిషత్ సారమే రామాయణం. సూర్యవంశమనగా అజ్ఞానాన్ని పోదోలే కాంతిపుంజము. అలాసుదీర్ఘంగా చెప్పాడు యోగి. మీరూ అలాగే చెబుతున్నారు. సులభంగా అర్థమయేట్టు చెప్పలేరా? నేనెటూ ఉపనిషత్తులు చదవలేను. అన్నది

యేదైనా ఉపకారంచేసి థాంక్స అయినా చెప్పదేం? లెటలోన్ యేదైనా యివ్వటం, అన్నాడట గురువు. గురువుగారు టైప్ ఇన్స్టిట్యూట్ నడుపుతున్నాడు. ఆ ఇన్స్టిట్యూట్‌లో కోచింగ్‌పొంది, టైప్ హైయ్యర్ ఫస్టనపాసైనాడు మాబంధువు కాని. బాగా కోచింగ్ యిచ్చారు. ఫస్ట్‌క్లాసొచ్చింది. అనన్నా అనలేదుట గురువుతో. చూస్తూనించున్నాడట. ఇన్స్టిట్యూట్ నడిపిన గురువు నొచ్చుకున్నాడట. ఇపుడు సరిగావిను. అలా థాంక్స్‌కోసం ఎదురుచూడటంలో మోరేట్. అంటే బస్తామోసినందుకు కూలీ యివ్వడేం అని ఆశించినట్టుట. కోచింగ్ పొందిన వాడేమో, నెలనెలా జీతం చెల్లించాగా, ఊరికే నేర్పాడా? అసలు తగినంత శ్రద్ధ తీసుకున్నాడా అని అనుకుంటాడట. అదీ లో మోరేలే.

అంత వరకు బాగా అర్థమైంది, ఇంకహై మోరేల్ యెలా వుంటుంది చెప్తారా? నింపాదిగా అడిగింది చంద్రిక.

ఒక వైష్ణవ భక్తుడుండేవాడు, ఆయనకో భార్య, ఆమె పతి ననుసరించింది. భక్తురాలు గూడాను, ఓ రోజురాత్రి నిద్రబోతుండగా, దొంగలు జొరబడి ఆమె ఒంటిమీద నగలు వొలవసాగారు, ఆమెవత్తిగిలి పడుకుని వున్నది. లేస్తే నగలు దూయకుండాపోతారని అరనకుండా పడుకున్నది. వాళ్ళసంశయిస్తుంటే రెండోవేపుతిరిగి పడుకున్నది. ఆ చేతినగలు దూసి తీసుకోమని ఆమెఆశయం, దొంగలు భయపడి, మేలుకొనే వున్నదనీ, తమనుగుర్తుపట్టి న్యాయాధికారికి చెపుతుందని పారిపోయారు. మరునాడుభర్త గమనించిఅడిగితే, ఒకవేపునగలు యెందుకులేవో చెప్పింది భార్య.

నేను అరవలేదుస్వామీ, వద్దనలేదుస్వామీ! రెండోవేపు తిరగంగానే పారిపోయూరు, వాళ్లూ రెండోవేపూ దూసి తీసుకోవాలనే అటుతిరిగాను అన్నది.

దానికి భర్తకి కోపమొచ్చింది, నీకెంత అహంకారం, నువ్వు యిచ్చేదానివీనూ, వాళ్లుతీసుకునేవాళ్లూనా? అంతా భగవంతుని యిచ్ఛ అని అనుకోలేకపోయూవు, అలా అనుకోటం రాలేదు నీకు. పద గురువుదగ్గరకి పోదాం. వాళ్ల సొమ్ము వాళ్ళకు చెందకుండా అట్టి పెట్టుకున్నావు, శిక్ష అడుగుతాము. అని లాక్కెల్లాడు.

గురువుకి దణ్ణం పెట్టి అంతాచెప్పి, నాభార్యకి అహంచావలేదు గురూ! ఇది భక్తురాలా? వాళ్లను భయపడేట్టుచేసి సొమ్ము మిగుల్చుకున్నది. అని శిక్షఅడిగాడు.

గురువు పకపకా నవ్వుతుండగా, దొంగలిద్దరూ పొంచి వుండి యిదంతాచూసి, విని, వచ్చి గురువు కాళ్లమీదపడి, ఒలిచినవగలన్నీ ఆయన పాదాలముందుంచి చెంపలేసుకున్నారు.

గురూ! మావల్ల అపరాధం జరిగింది, మాతప్పు మాకు తెలిసివచ్చింది. అజ్ఞానం తొలగిపోయింది, అమ్మవారి వంటి మీద నగలు ఒలిచి తీసిన యీ చేతులు నరికించడి అన్నారు' నిలబడ్డారు.

దానికి గురువు పెద్దగానవ్వాడు.

అమాయకులారా! మీకందరికీ సరియైన జ్ఞానోదయం కలగాలని దైవమే అంత నాటకమాడి మీకుజ్ఞానం కలిగించాడు

శిక్ష వేయటానికి నేననగాయెంత, సముద్రంలో నీటిబిందువును. దైవమెంత దయాస్వరూపుడు! మీ మీద ప్రేమచేతే అలా చేశాడు పొండి అనివగలు భర్తరాలికిచ్చి వంపేశాడు. దొంగలు జ్ఞానులై వెళ్లిపోయారు. అది హైమోరెల్ అన్నది చంద్రమతి.

ఇపుడు బాగా అర్థమైంది మేడమ్. నేను చిన్న సంఘటన చెప్తాను మేడమ్, దాన్నే మనాలో చెప్పండి. అని మొదలెట్టింది చంద్రిక.

## 2

కుసుమ భ్రమకి వ్రిమాదాగ్కిలోనై, అందానికి వయసుకీ ఆశకీ లొంగిపోయింది, తల్లిచేతికి చిక్కిపోయింది, తల్లి వీలైనంత గలాభాచేసింది. వలుగురెదుటా కుసుమను కడిగేసింది, కుసుమపడిపూరుకున్నది, పద్దవారుచెడరు, అనుకున్నది

మొదట్లోనేమో సంఘాన్ని ధిక్కరించి, వంచకుడితో పోయిందనీ, తెలివితక్కువ మొద్దనీ, యెదానవేసుకుని యీడుతున్నాననీ, దీన్నితీసికెళ్లండనీ కుసుమభర్మ అంతేననీఅనేది. ఇద్దరు సంతతి కలిగాక పరిస్థితు లనుకూలించగా, వంచకునికి దయపుట్టి కుసుమను తీసుకుపోయాడు పిల్లలతోసహా, అప్పుడు తల్లి భవాని ఉత్తరహిందూస్థానమంతా యాత్రలుచేస్తున్నది. కాశీ, బద్రీనాథ్, పూరీ, గయ, ప్రయాగ అలా ఆలస్యమైంది.

కొంప జేరేప్పటికి గుప్పిట్లోఉండాల్సిన కుసుమలేదు. మరోతప్పు కనిబెట్టింది భవాని. ఇపుడుకుసుమ లేచిపోయిందనీ లేవదీసుకుపోయాడనీ వాదువేసి యాగీచేసింది, ఇరుగుపొరుగు

యెదుట సొద వెళ్లబోసి వలవలా యేడ్చింది. అట్లాఅని కుసుమను వెలివేయదలచలేదు భవాని. దాడిచేసింది.

నీ దోవనువ్వు చూసుకున్నావు. అంటుండగా కుసుమ సంచీ అందించగానే క్షమించి వచ్చేసేది.

అయినా యింకాతప్పులెన్నుతూనే వున్నది భవాని. వరిహారం కింద యేదోమిషపెట్టి గుంజుతూనే ఉన్నది. కుసుమ తరువాతిబిడ్డలకు పెళ్లిచేయటానికి డబ్బులేదట, వారూ కుసుమ వెళ్ళిన మార్గానే వెళ్ళేటట్టు వున్నారుట, అది జరగకముందు పెళ్లిళ్లు చేసేయాలిట. సంబంధాలు చూసేసిందట, లాప్పాయింట్స్‌యెత్తి కుసుమనీ వంచకుడినీ బెదిరించి. మీదోవన మీరు సుఖంగా ఉంటే సరి, యెవరెట్టా చచ్చినాసరే, అని పళ్ళు పటపట లాడించి గుడ్లురిమింది.

వంచకుడు ఊరుకోక సుఖమెక్కడున్నదండీ! మీ అమ్మాయికి జాండిస్‌వచ్చి ముదిరిపోతే మీకుతంతియిస్తే వచ్చి తిట్టి మీ అందరికీ వంటచేయమని పిలిపించారు, మోసపోయాము. పోతాను రైలుచార్జీలు నామొహాన పారేయండి, జాండిస్ తగ్గిపోయింది లేచితిరుగుతున్నదిగా కుసుమా, యింకానేనెందుకిక్కడా? అని ఆనాడే రైలందుకుని వెళ్లిపోయినాడు గదండీ. మాయిబ్బందులు మేము వడ్డాము, అన్నాడు.

దానికింకా మండిపడి పదిహేనేళ్ళనాటి విషయాలన్ని యెత్తి దెప్పి రైలుచార్జీవడేసిపుచ్చుకుని వెళ్లిపోయింది భవాని అంత వరకు దేముడు మెచ్చాడు.

కాని యేటికెదురీదుతూ యిల్లుకొనుక్కని దాంట్లోచేరి, పిల్లలను చదివించు కుంటుండగా వచ్చింది తల్లిభవాని.

విశాలంగానవ్వుతూ, తీయగామాట్లాడుతూ రెండురోజులు వంటచేసి వడ్డించింది తల్లిభవాని, మూడోనాడు అసలుసంగతి బైటబెట్టింది భవానమ్మ.

హైదరాబాదులో నాయిల్లు మరీపాత పురాణమైంది, అమ్మేస్తున్నా, మీరు కొంటారని, కొనాలని, పరాయివాళ్ళ కెందుకమ్మాలని, నా కూతురుకే యిల్లు చెందాలని, చెప్పాలని వచ్చాను. దానివెలరెండులక్షలు, చుట్టూకొబ్బరిచెట్లున్నాయి. మరొకరికైతే మూడులక్షలని నిక్కచ్చిగాచెప్పేదాన్ని, కుసుమ కన్నకూతురుగనక రెండులక్షలకే అమ్మాలనివచ్చాను. కొనాలి రాతకోతలైపోవాలి, నేనుపోవాలి. అన్నది కన్నతల్లిభవానమ్మ

దీనీ నేమవాలి మేడమ్? అనడిగింది చంద్రిక.

— (౦) —